మనం
కడప | అన్నమయ్య




# కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

- మద్యం సేవించి పాఠశాలక రాక - విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన
- తరచూ విధులకు డుమ్మా కొడుతున్నా చర్యలు శూన్యం
- ప్రయివేట్ వ్యక్తులతో విద్యా బోధన - పట్టించుకోని అధికారులు

పెనగలూరు(ఫిబ్రవరి 09), మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం చక్రంపేట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న కీచక ఉపాధ్యాయుడు తిరుపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తరచూ మద్యం సేవించి పాఠశాలకు రావడం, ప్రయివేట్ వ్యక్తి కూడా విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పుకోలేని చోట్ల చేతులు వేస్తున్నాడని పిల్లలు, తల్లి దండ్రులు చెబుతున్నారు. విద్యార్థులను నేల పై కూర్చో బెట్టి ఉపాధ్యాయుడు తిరుపాల్ మాత్రం దర్జాగా బెంచీలపై పడుకుంటున్నాడు. తిరుపాల్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి ఆన్లైన్ లో హాజరు చేసుకుని ఇంటికి వెళ్తున్నా పట్టించు కునే అధికారులే లేక పోవడం విశేషం. తిరుపాల్ అనే ఉపాధ్యాయుడు ఇంటికి వెళ్లి ఆయన



స్థానంలో ప్రయివేటు వ్యక్తిని ఏర్పాటు చేసి పిల్లలుకు చదువు చెప్పిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించు కోవడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రయివేటు వ్యక్తి పిల్లలతో అసభ్యకరం ప్రవర్తిస్తున్నారని పిల్లలు చెబుతున్నారు. కీచక ఉపాధ్యాయుడును వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లి దండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై ఎంఈవోలు గిరివరదయ్య, సుబ్బారాయుడులను వివరణ కోరగా




చక్రంపేట ఉపాధ్యాయుడు తిరుపాల్‌పై వచ్చిన ఆరోపణలపై విచారించి నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో కూడా ఉపాధ్యాయుడు ప్రవర్తన సరిగ్గా లేక పోవడంతో మెమో ఇచ్చి ఉన్నామని చెప్పారు. ఈ విషయాన్ని డిఈవో దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.


# ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ పురోగతి కేంద్ర ప్రభుత్వం స్పష్టం

**పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ (జేజీవీ) అమలుపై స్పష్టత కోరిన వైయస్సార్ సీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి**

మనం న్యూస్ ఫిబ్రవరి 9: ఇంటి నీటి కనెక్షన్ల పురోగతి జల్ జీవన్ మిషన్ ప్రారంభమైన ఆగస్టు 2019 నాటికి కేవలం 30,74,310 గ్రామీణ ఇళ్లకు (32.18%) మాత్రమే నల్లా నీటి కనెక్షన్లు ఉన్నాయి. మిషన్ అమలులోకి వచ్చిన తర్వాత అదనంగా 40,78,016 ఇళ్లకు నల్లా నీటి కనెక్షన్లు అందించబడ్డాయి. 06.02.2026 నాటికి రాష్ట్రంలోని 95,53,169 గ్రామీణ ఇళ్లలో 71,52,326 ఇళ్లకు (74.87%) నల్లా నీటి కనెక్షన్లు పూర్తయ్యాయి. బాధ్యత రాష్ట్రాలదే కేంద్రం సహకారం తాగునీరు రాష్ట్ర పరిధిలోని అంశం కావడంతో ప్రణాళిక, అమలు, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానివే. అయితే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తూ మద్దతుగా నిలుస్తోంది. నిధుల కేటాయింపు వినియోగం జల్ జీవన్ మిషన్ కింద 2019-20 నుండి 2025-26 వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ.16,855.66 కోట్లు కేంద్ర వాటాగా కేటాయింపు జరిగింది. ఇందులో రూ.2,324.89 కోట్లు నిధులు ఉపసంహరించుకోగా రూ.2,316.42 కోట్లు వ్యయం చేయబడింది. నీటి నాణ్యత ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ప్రాధాన్యం ఫ్లోరైడ్ వంటి రసాయన కాలుష్యంతో ప్రభావిత ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది. సురక్షిత ప్రత్యామ్నాయ నీటి వనరులతో పైప్ నీటి సరఫరా పథకాలు అమలు చేయాలని రాష్ట్రాలకు సూచనలు. తాత్కాలికంగా సముదాయ నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యక్తికి రోజుకు 810 లీటర్ల శుద్ధి నీరు అందించేలా చర్యలు. సాంకేతిక మార్గదర్శకాలు, కేంద్ర ప్రభుత్వం 'Drinking Water Treatment Technologiesµµ హ్యాండ్‌బుక్ (మార్చి 2023) "Water Quality Monitoring Handbook" (డిసెంబర్ 2024) విడుదల చేసింది. ఇవి ఫీల్డ్ స్థాయి అధికారులకు ప్రాయోగిక




మార్గనిర్దేశం చేస్తాయని తెలిపింది. జల్ జీవన్ మిషన్ పొడిగింపు సాధించిన పురోగతిని దృష్టిలో ఉంచుకొని జల్ జీవన్ మిషన్‌ను డిసెంబర్ 2028 వరకు పొడిగించారు. 2025-26 బడ్జెట్‌లో మొత్తం వ్యయాన్ని పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. మొత్తంగా, ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ కింద నల్లా నీటి కనెక్షన్లలో గణనీయమైన పురోగతి సాధించామని, నీటి నాణ్యత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో జల్ శక్తి శాఖ సహాయ మంత్రి వి.సోమన్న లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.



# కలిసికట్టుగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తాం : మహాశివరాత్రి హత్యరాల బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**






రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 9 మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశించారు. సోమవారం నాడు రాజంపేట మండలం హత్యరాల దేవస్థానం నందు బ్రహ్మోత్సవాల వార్షిక వాల్ పోస్టర్లను అధికారులు మరియు ఆలయ చైర్మన్ తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని చమర్తి జగన్ మోహన్‌రాజు సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఆలయ ప్రాంగణంతో పాటు,పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు,నిరంతర విద్యుత్ సరఫరా, ఆలయానికి విద్యుత్ దీపాల అలంకరణ,చలువ పందిర్లు తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు జగన్ మోహన్ రాజు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ చైర్మన్, తెలుగు దేశం పార్టీముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



ఓబులవారిపల్లి, ఫిబ్రవరి 09, మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం లో టిడిపి నియోజకవర్గ బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో వారి సతీమణి టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి బొమ్మవరం కమ్మపల్లి, శంకరాపురం ఎస్సీ కాలనీ, గోవిందం పల్లి, మంగళంపల్లి, పి కమ్మపల్లి, గోబ్బూరు వారి పల్లి, పాపిరెడ్డిపల్లి లో సోమవారం ఉదయం నుండి నిర్విరామముగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. తమ ఇంటికి వచ్చి సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ముక్కా వరలక్ష్మికి ఆమె ప్రజలపై చూపిస్తున్న ఆదర అభిమానానికి ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు ప్రభుత్వం అందంగా నిలుస్తుందని అవసరంలో ఉన్న అర్హులైన కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా సహాయం అంది ఎలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని అంతేకాకుండా ఎంతోమంది పేద బడకు బలహీన వర్గాల ప్రజలు తమ వద్ద అత్యవసర సమయాలలో డబ్బులేకపోవడం అటువంటి సమయాలలో అప్పులు చేసుకొని చికిత్స చేసుకొని ఎలాగలాగూ తమ ఇంటి పెద్ద ను కాపాడుకుంటారు కానీ అప్పు తీసుకొని వచ్చిన డబ్బులు తిరిగి చెల్లించాలి అంటే కాయ కష్టం చేసి తీర్చాల్సిన పరిస్థితి అలాంటి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి గా సీఎం సహాయనిధి ఆశాజ్యోతి లా ఉండడం చెక్కులను స్వయంగా ఆ లబ్ధిదారులకు అందజేసి వారి మహాలో చిరునవ్వుని చూస్తే చాలా సంతోషంగా ఉంటుందని ఒక దృఢ సంకల్పంతో ఇంటింటికి వెళ్లి సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేయడం ఆనవాయితీగా మార్చుకున్నామని ముక్కా వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ అందించే పథకాలు మన మొబైల్‌లోనే లభ్యం...



ముద్దనూరు, ఫిబ్రవరి, 09, (మనం న్యూస్): వ్యవసాయ శాఖ అమలుపరిచే పథకాలు ప్రతి రైతుకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతులకు మరింత సులభతరంగా చేరువ అయ్యే విధంగా ఉబరైజేషన్ యాప్, ఏపీ ఎయిమ్స్ 2.0యాప్ లను ప్రవేశపెట్టిందని ఈ రెండు యాప్లను రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తమ మొబైల్ లలో రిజిస్టర్ చేసుకొని వారికి ఉపయోగపడే వివిధ పథకాలను పొందవచ్చునని, మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ సౌజన్యముతో రూపొందించబడిన ఊబరైజేషన్ యాప్ వల్ల కిసాన్ డ్రోన్ పరికరం ను రైతు తనకు ఇష్టం వచ్చిన డ్రోన్ పరికరాన్ని అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకోవడానికి ఉబరైజేషన్ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు.


## గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు. సిఐ



ముద్దనూరు, ఫిబ్రవరి, 09, (మనం న్యూస్): జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన కోడిగాండ్ల పల్లె గ్రామంలో సీఐ నగేష్ బాబు రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో మెలగాలని అలా ఎవరైనా నిబంధనలకు అతిక్రమించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపడుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రంగురంగుల రాజకీయ జెండాల నుండి భద్రత కల్పించండి

### వైసిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు సుకేసులు రఫీ




ఓబులవారిపల్లి ఫిబ్రవరి 9 మనంన్యూస్: తరతరాలుగా ముస్లింల అభ్యున్నతికి, సంక్షేమానికి కేటాయించిన కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను కూటమి ప్రభుత్వం ప్రభుత్వంలో విలీనం చేయాలని చూడటం అత్యంత దుర్మార్గమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నేతలు నిప్పులు చెరిగారు. మతపరమైన మనోభావాలతో ముడిపడి ఉన్న భూములను లాక్కోవాలని చూడటం మైనారిటీల హక్కులను కాలరాయడమేనని వారు మండిపడ్డారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏఓ రామాంజునేయ నాయక్ ను కలిసి తమ నిరసనను వ్యక్తం చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్ రఫీ, సంయుక్త కార్యదర్శి షేక్ షర్మిల ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల ఆస్తులను అభివృద్ధి పథకాలకు కాకుండా ప్రభుత్వం తన స్వాధీనంలోకి తీసుకోవాలనుకోవడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ బాషా, ఎస్ సుభాని, ఎస్ మస్తాన్, ఎస్ పేరు సాహెబ్, ఎస్ ఇలియాస్, షేక్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## ఏపీ గౌరవ్ అవార్డు అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం



రైల్వేకోడూరు, ఫిబ్రవరి 09, మనం న్యూస్: కడపలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ గౌరవ్ అవార్డు 2026 కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు గర్వకారణంగా, సామాజిక న్యాయం మరియు మానవ హక్కుల సేవా కార్యక్రమాలలో అనుపమమైన సేవలు అందించిన సయ్యద్ మెహతాజ్ బేగం కు ప్రతిష్టాత్మక ఏపీ గౌరవ అవార్డు అందుకోవడం విశేష గౌరవకరమైన విషయం అని ఆమె బంధువులు తెలిపారు. ఈ పురస్కారాన్ని జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్. అన్సారీ స్వయంగా ప్రదానం చేయడం మెహతాజ్ బేగం కు సేవా విలువను మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టింది. ఈ అవార్డుకు తనను నామినేట్ చేసినందుకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సైని కలిసిన మండల టిడిపి నేతలు



సిద్ధవటం ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సిద్ధవటం ఎస్సై పోకల హారిక ను సోమవారం పోలీస్ స్టేషన్ లో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పూలబుకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎస్సై హారిక మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతత వాతావరణం ఉండేటట్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మండలంలో తొలి మహిళా ఎస్సైగా బాధ్యతలు తీసుకొని శ్రీశైల దక్షిణ ముఖ ద్వారం గా పేరుగాంచిన సిద్ధవటంలో విధులు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, బాలకృష్ణ,సుబ్బరాయుడు, జ్యోతి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు







# బ్రహ్మంగారి మఠం: భక్తి తరంగాల దివ్యధామం.. అక్షర సత్యాల కాలజ్ఞాన నిలయం!

### రూ. 136.63 కోట్లతో బ్రహ్మంగారి క్షేత్ర పునర్వైభవం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 'ఆధ్యాత్మిక భాగీరథ్యం'

మనం న్యూస్ : ఏ మట్టిలోనైతే త్రికాల జ్ఞాని పాదముద్రలు పడ్డాయో.. ఏ గాలిలోనైతే కాలజ్ఞాన రహస్యాలు నిక్షిప్తమై ఉన్నాయో.. ఏ క్షేత్రమైతే భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోందో.. అదే పరమ పవిత్ర శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సజీవ సమాధి క్షేత్రం. కందిమల్లయపల్లె అంటే కేవలం ఒక ఊరు కాదు, అది కలియుగ వైకుంఠం. అక్కడ గంటల మోతలో స్వామివారి తత్వం వినిపిస్తుంది, పారే నీటి సవ్వడిలో 'ఓం నమః కాలజ్ఞానాయ' మంత్రం ప్రతిధ్వనిస్తుంది. భక్తి భావన గుండెల్లో మెదిలితే చాలు.. స్వామివారి దర్శనం జన్మధన్యమనిపిస్తుంది. అటువంటి ఈ దివ్య క్షేత్రానికి నూతన వైభవాన్ని అద్దేందుకు, భక్తుల సౌకర్యార్థం ప్రపంచ స్థాయి వసతులను కల్పించేందుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తన అంకితభావంతో అద్భుతమైన 'ఆధ్యాత్మిక ప్రణాళిక'ను సిద్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం (ౡ=ూూాూాణ) స్కీమ్ కింద రూ. 136.63 కోట్లతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్, భవిష్యత్తులో బ్రహ్మంగారి మఠాన్ని ఆధ్యాత్మిక శిఖరాగ్రాన నిలబెట్టనుంది.






**మహత్యం.. మహిమల అక్షర మాల**

బ్రహ్మంగారి మఠం మహిమలు వర్ణనాతీతం. ఆ గడ్డపై అడుగు పెట్టిన ప్రతి భక్తునికి స్వామివారి స్పర్శ తగిలినంత అనుభూతి కలుగుతుంది. "చెప్పినట్టు జరుగుతుంది.. నా మాట తప్పదు.. కలియుగమందు కనువిందు చేస్తుంది నా మహిమ!" నాడు స్వామి పలికిన ఈ మాటలే నేడు ఈ క్షేత్ర అభివృద్ధికి మూలస్తంభాలు. సిద్ధయ్యకు ప్రాణదానం: భక్తికి ప్రాణం అడ్డుకాదని నిరూపించిన స్వామివారి మహిమ, నేటికీ భక్తుల్లో అచంచల విశ్వాసాన్ని నింపుతోంది.

కాలజ్ఞాన రహస్యం: "కాశీ పట్నం కలకలలాడుతుంది.. కుంభకోణం కుప్పకూలుతుంది" అని వందల ఏళ్ల క్రితమే రాసిన అక్షరాలు నేడు కళ్లముందు కదులుతుంటే, స్వామివారి దివ్య దృష్టికి లోకం విస్తుపోతోంది. ఈ మహిమలను, కాలజ్ఞాన సందేశాలను భక్తులకు కళ్లకు కట్టేలా అత్యుత్తమ లైట్ అండ్ సౌండ్ షో, డిజిటల్ మ్యూజియం ఈ అభివృద్ధి ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**ఉపాలయాల విశిష్టత.. శక్తి పీఠాల కలయిక**

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కేవలం ప్రధాన మఠమే కాకుండా, అనుబంధ ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తూ, క్షేత్రానికి సంపూర్ణత్వాన్ని ఇస్తున్నారు:

జ్ఞాన సరస్వతి – ఈశ్వరి దేవి మఠం: తత్వబోధనలతో ఆధ్యాత్మిక వెలుగులు నింపిన అమ్మవారి మఠం, నేడు జ్ఞాన కాంతులతో వెలిగిపోనుంది.

భక్తి శిఖరం – కక్కయ్య స్వామి మఠం: స్వామివారి ప్రియశిష్యుడైన కక్కయ్య మఠం, కులమతాలకు అతీతమైన భక్తిని చాటిచెబుతుంది.

క్షేత్ర పాలకురాలు – పోలేరమ్మ: భక్తుల రక్షణ కవచమైన అమ్మవారి ఆలయానికి విశాలమైన రహదారులు, ఆధునిక క్యూలైన్లు ఈ ప్లాన్‌లో ప్రాధాన్యత పొందాయి.

ఎమ్మెల్యే పుట్టా అచంచల భక్తి – నియోజకవర్గ భాగ్యవిధాత

**"సేవయే సకలార్థ సాధనము"**

ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచిచూడకుండా, స్వామివారిపై ఉన్న పరమ భక్తితో తన సొంత నిధులు రూ. 7 లక్షలను వెచ్చించి ౡూ= (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారుచేయించడం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి చిత్తశుద్ధికి, ఆయన అంకితభావానికి నిదర్శనం. రాత్రి వేళల్లో స్వర్ణ కాంతులతో మెరిసిపోయే ఆలయ గోపురాలు, ఆధ్యాత్మిక పారవశ్యాన్ని పంచే ఉద్యానవనాలు, తెలుగుగంగా కట్ట ప్రాంతంలో పర్యాటక సౌందర్యంఇవన్నీ కలిసి బ్రహ్మంగారి మఠాన్ని భూలోక స్వర్గంగా మార్చబోతున్నాయి.

"నిజం నిలకడ మీద తెలుస్తుంది" అన్న స్వామి వారి మాటలు నేడు నిజమవుతున్నాయి. కాలజ్ఞాన గడ్డపై భవిష్యత్ తరాల కోసం ఎమ్మెల్యే పుట్టా వేస్తున్న ఈ అభివృద్ధి అడుగులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆధ్యాత్మికత, ఆధునికత మేళవించిన ఈ దివ్య క్షేత్రం, త్వరలోనే ప్రతి భక్తుని గుండెల్లో భక్తి జ్యోతిని వెలిగించడం ఖాయం.

# మహారాణి ఆత్మబలిదానం.. యల్లమరాజు చెరువు అమర కావ్యం!

- -17వ శతాబ్దపు కట్టడం.. మట్లి రాజుల త్యాగనిరతికి నిదర్శనం
- -ప్రజల కోసం గర్భిణి అని తెలిసి కూడా ప్రాణాలర్పించిన సాహసనారి
- -నేటికీ 1500 ఎకరాలకు వరప్రదాయిని.. కోడూరు ప్రాంత చారిత్రక సంపద
- -నిరాదరణలో గ్రామ దేవతలు.. పునరుద్ధరణ కోరుతున్న భక్తులు



చిట్వేలి: ఫిబ్రవరి 9 మనం న్యూస్ ప్రతినిధి

తిరుపతి జిల్లాలోనే రెండో అతిపెద్ద చెరువుగా ప్రసిద్ధి చెందిన యల్లమరాజు చెరువు కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదు, అది ఒక మహోన్నత త్యాగ శిఖరం. 17వ శతాబ్దంలో చిట్వేలి మండలం చెర్లోపల్లి సమీపంలో ఈ చెరువు నిర్మాణం జరిగింది. మట్లి రాజులలో పేరొందిన యల్లమరాజు పరిపాలనలో రూపుదిద్దుకున్న ఈ జలాశయం వెనుక కన్నీటి గాథ దాగి ఉంది.

**-ప్రజా శ్రేయస్సు కోసం మహారాణి త్యాగం**

చెరువు నిర్మాణ సమయంలో కట్ట, తూము ఎన్నిసార్లు కట్టినా నిలవకుండా తెగిపోతుండేవి. దీనికి పరిష్కారంగా నిండు గర్భిణిని బలి ఇస్తేనే కట్ట నిలుస్తుందని సాధువులు చెప్పడంతో రాజు విస్మయానికి గురయ్యారు. చాటింపు వేయించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో, ప్రజా క్షేమమే పరమావధిగా భావించిన యల్లమరాజు భార్య (మహారాణి) తను నిండు గర్భిణి అని తెలిసి కూడా ఆత్మబలిదానానికి సిద్ధమయ్యారు. తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమె చేసిన త్యాగంతోనే ఈ చెరువు కట్ట శాశ్వతంగా నిలిచిపోయిందని చారిత్రక ప్రతీతి. అందుకే ఆ రాజుజ్ఞాపకార్థం దీనిని 'యల్లమరాజు చెరువు'అని పిలుస్తున్నారు.

**-నేటికీ సజీవమైన ఆచారాలు**

అప్పటి నుండి దాదాపు 1500 ఎకరాలకు ఈ చెరువు సాగునీరు అందిస్తూ రైతుల పాలిట కల్పవృక్షంగా మారింది. చెరువు నిండిన తర్వాత దున్నపోతును బలి ఇచ్చి, ఆ రక్తాన్ని నీళ్లలో కలిపిన తర్వాతే తూము తెరిచి సాగునీటిని వదలడం ఇక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం.

**-దీనస్థితిలో గ్రామ దేవతలు**

చెరువు కట్ట నిర్మాణ క్రమంలో ఇక్కడి గ్రామ దేవతలు ఒసూరమ్మ, దొనకొండమ్మ, మాతమ్మ, మల్లాలమ్మ ఒక్కొక్కరు ఒక్కో చోట వెలిశారు.

వీరిలో ఒసూరమ్మ (మైలపల్లె), దొనకొండమ్మ (గుడ్లవారిపల్లె) పూజలు అందుకుంటుండగా.. చెరువు మొండి కట్ట వద్ద ఉన్న మాతమ్మ, కొండపైన ఉన్న మల్లాలమ్మ వారికీ ఎటువంటి ఆలయం లేక ఎండకు, వానకు తడుస్తూ దీనస్థితిలో ఉన్నారు."మన పూర్వీకుల త్యాగాలకు చిహ్నాలైన ఈ దేవతా మూర్తులను సంరక్షించుకోవాలి. హిందూ ధార్మిక సంస్థలు చొరవ చూపి, మాతమ్మ, మల్లాలమ్మ దేవాలయాలను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు ఈ చరిత్రను అందించాలి" అని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కృషి,పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు



సిద్ధవటం,ఫిబ్రవరి 9 (మనం న్యూస్)


క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపియస్పీ 11వ బెటాలియన్ కమాండెంట్ కే.ఆనంద రెడ్డి అన్నారు. సిద్ధవటం మండలం భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్ 1994 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ హుస్సేన్ కుమార్తె రిజ్వానా ఇటీవల విడుదలైన గ్రూపు – 1 ఫలితాల్లో విజయం సాధించి సివిల్ డీఎస్పీగా ఎంపికైన విషయం విధితమే.ఈ సందర్భంగా బెటాలియన్లో ఆమెకు ఆదివారం అభినందన సభను 1994 బ్యాచ్ పోలీసులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ కే.ఆనంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ చదువుల పట్ల అంకితభావం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు.విద్యే భవిష్యత్తుకు పునాది అని, క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత స్థానాలు సులభంగా చేరుకో గలమన్నారు. 1994బ్యాచ్‌కు చెందిన పోలీసులు, అధికారులు మాట్లాడి ఆమెను కొనియాడారు.రిజ్వాన మాట్లాడుతూ ఈ విజయం సాధించడానికి మా అమ్మానాన్న కృషి ఎంతైనా ఉందని తెలిపారు.ఈ విజయం నా ఒక్కరిది కాదని నా తల్లితండ్రులు,1994 బ్యాచ్ మరియు 11 వ బెటాలియన్ కుటుంబ సభ్యుల అందరిదని తెలిపారు.



ఇంతమంది నన్ను సన్మానించడం నాకు చాలా ఆనందంగా ఉందని బెటాలియన్లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు పోటీ పరీక్షలు రాసేవారికి సలహాలు ఇస్తానని చెప్పారు. అనంతరం ఆమెను సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ 14వ బెటాలియన్ కే.ప్రభుకుమార్, అసిస్టెంట్ కమాండెంట్ పీ.ఎన్.డి ప్రసాద్,పి.రాజశేఖర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్

## ఫిర్యాదు దారులకు న్యాయం చేయండి

### అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు



కడప ఫిబ్రవరి 9(మనం న్యూస్): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.